

సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

**అమీర్‌పేట్, జూన్ 16(ఆంధ్రప్రభ):** ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద జులై 1వ తేదీన నిర్వహించే అమ్మవారి కళ్యాణం ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా భక్తుల పూజలు అందుకుంటున్న అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికావద్దనే ఆలోచనలతో ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఆలయాన్ని పుణ్యక్షేత్రం మాదిరిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఆలయం చుట్టూ అద్భుతమైన రోడ్లు, ఆలయం ముందు, పక్కన దాతల సహకారంతో భారీ రేకుల షెడ్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంతో మహిమ గల అమ్మవారి కళ్యాణం వీక్షించేందుకు నగరం నుండే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిపారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమ్మవారి కళ్యాణం నిర్వహణకు ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయల ను కేటాయిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎంతో గొప్పగా నిర్వహించే అమ్మవారి కళ్యాణంలో పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జోగినీలు, శివసత్తులకు దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కళ్యాణం తర్వాతి రోజు 2వ తేదీన నిర్వహించే రథోత్సవంలో ఎలాంటి ఆంక్షలు పెట్టవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో మొట్టమొదటి 360 ఇమ్మర్సివ్ డోమ్

**హైదరాబాద్, జూన్ 16 (ఆంధ్రప్రభ)**: హైదరాబాద్- నెక్సస్ హైదరాబాద్ మాల్ జూన్ 12, 2025 నుండి వినోదాన్ని పునర్నిర్వచించే ఆకర్షణీయమైన డోమ్ అయిన 360 డోమ్‌ను ప్రకటించడానికి సంతోషిస్తోంది. అన్ని వయసుల సందర్శకులు డైనమిక్ విజువల్స్, ఇంటరాక్టివ్ స్టోరీ టెల్లింగ్‌ను మిళితం చేసే బహుళ-సెన్సరీ వండర్‌ల్యాండ్‌లోకి అడుగు పెట్టవచ్చు, ఇది దుకాణదారులు, కుటుంబాలకు మరపురాని సాహసాన్ని వాగ్దానం చేస్తుంది. ఈ 360 ఇమ్మర్సివ్ డోమ్ చేతితో ఎంచుకున్న ఆకర్షణీయమైన ప్రదర్శనలను అందిస్తుంది, ప్రతి ఒక్కటి దాదాపు 5 - 6 నిమిషాల పాటు ఉంటుంది. ప్రేక్షకులను ఊహాత్మక రంగాల ద్వారా ప్రయాణంలో తీసుకెళ్లడానికి రూపొందించబడింది. ఈ ప్రత్యేకమైన లీనమయ్యే అనుభవంలో అలాద్దీన్, క్వాంటం వరల్డ్, బ్లాక్ హోల్ వంటి ఉత్తేజకరమైన ప్రదర్శనలున్నాయి. ప్రతి ప్రదర్శన ఒక సంక్షిప్త దృశ్య ప్రయాణం, ఇది వీక్షకులను విభిన్న ప్రపంచాలలోకి ఆహ్వానిస్తుంది. అన్ని వయసుల వారికి చిరస్మరణీయ అనుభవాన్ని అందిస్తుంది. టిక్కెట్లు ఒకే ప్రవేశానికి రూ.199, రెండు: రూ. 300, ముగ్గురు, నలుగురు, ఐదు మంది ఉన్న కుటుంబానికి 400, 500, రూ.800ల ధరలకు లభిస్తాయి. ఈనెల రోజుల అనుభవం అన్ని వయసుల సందర్శకులను స్వాగతిస్తుంది, టిక్కెట్లు మాల్‌లో అందుబాటులో ఉన్నాయి.

**CHANGE OF NAME**

I, Gudur Akshaya Reddy, daughter of Gudur Jeevan Reddy, residing H.No.6-5-392, Plot No.46, Phase 5, Type T2, Self Finance colony,Vanasthalipuram Rangareddy -500070, Telangana have changed my name from **GUDUR AKSHAYA TO GUDUR AKSHAYA REDDY,**D/o.Gudur Jeevan Reddy, For all purposes

# ఫాదర్స్ డే... డాబర్ సియన్స్ భావోద్వేగ ప్రకటన

**హైదరాబాద్, జూన్ 16 (ఆంధ్రప్రభ):**

ఈ ఫాదర్స్ డే న, న్యూట్రాస్యూటికల్ అండ్ వెల్నెస్ రంగంలోకి కంపెనీ కొత్త వ్యూహాత్మక ప్రయత్నంగా సియన్స్ బై డాబర్ తన హృదయాలను తాకుతోంది. అతను ఎప్పుడూ వినని కాంప్లిమెంట్స్ అనే హృదయాన్ని కదిలించే చిత్రంతో ఉంది. ఈ ప్రచారం సాంప్రదాయ పితృత్వ భావనల నుండి దృష్టిని మార్చి, తండ్రుల భావోద్వేగ బలాన్ని జరుపుకుంటుంది, ఎక్కువగా ఇచ్చేవారిని తరచుగా తక్కువగా అభినందిస్తారని గుర్తు చేస్తుంది. సియెన్స్ కాంప్లిమెంట్స్ హి నెవర్ హియర్డ్ అనే హృదయాన్ని కదిలించే ఫాదర్స్ డే చిత్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాబర్ ఇండియా లిమిటెడ్‌లోని కస్టమర్ మార్కెటింగ్ అండ్ ఈకామ్ ఇన్నోవేషన్స్ హెడ్ - ప్రత్యూష్ గుప్తా మాట్లాడుతూ... సియన్స్ అంటే నిశ్శబ్దమైన, స్థిరమైన సంరక్షణ - సైన్స్‌లో పాతుకుపోయి, సానుభూతితో నడిచేదన్నారు. ఈ చిత్రం తరచుగా భావోద్వేగపరంగా నిర్లక్ష్యం చేయబడే తండ్రులకు స్వరం ఇస్తుందన్నారు. స్వీయ సంరక్షణ అనేది విలాసవంతమైనది కాదని - ఇది చాలా అవసరం అనే తమ నమ్మకాన్ని బలపరుస్తుందన్నారు. డాబర్ ఇండియా లిమిటెడ్, ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ సౌత్ బిజినెస్ హెడ్ - స్మేర్త్ ఖన్నా మాట్లాడుతూ... కాంప్లిమెంట్స్ హి నెవర్ హియర్డ్ బ్రాండ్ ప్రధాన ఉద్దేశ్యాన్ని సంగ్రహిస్తుందన్నారు. తమ సర్వస్వం ఇచ్చేవారికి మద్దతు ఇవ్వడం, కానీ ప్రతిఫలంగా ఏమీ అడగని వారికి మద్దతు ఇవ్వడమన్నారు. సియన్స్ అనేది నిజమైన, వ్యక్తిగతమైన, గడువు ముగిసినట్లు అనిపించే సంరక్షణ గురించి అని తెలిపారు.

**GREATER HYDERABAD MUNICIPAL CORPORATION**
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

**కొటేషన్ ప్రకటన**

**నెం. ఇఇ/హెచ్‌వైటిఎస్ఆర్/ఎల్‌బిఎన్‌జడ్/7/2025-26/93** **తేది: 16.06.2025**

పేరు పొందిన సంస్థల నుండి సీలు వేసిన కొటేషన్లు కోరబడినవి. అవి **19.06.2025** న దిగువ సంతకందారునిచే స్వీకరించబడును. ఇతర వివరాలను కార్యనిర్వాహక ఇంజనీర్ వారి నుండి కార్యాలయ వేళలలో పొందగలరు. **ఐటం వివరణ: 1)** నైలాన్ ఫ్లోరింగ్ మ్యాట్ 5-8 మి.మీ మందం మరియు 6 అడుగుల వెడల్పు సహా లేబర్ ఛార్జీలు, అడెసివ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు, అన్ని ఛార్జీలు మొదలగునవి కంప్లీట్ యొక్క సరఫరా మరియు బిగించుట. **పరిమాణం:** -, **యూనిట్:** చ.మీ. **మొత్తం:** -. **2)** గోడలకు ఏదేని థీం యొక్క వాల్ పేపర్ సహా లేబర్ ఛార్జీలు, అడెసివ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు, అన్ని ఛార్జీలు మొదలగునవి కంప్లీట్ యొక్క సరఫరా మరియు బిగించుట. **పరిమాణం:** -, **యూనిట్:** చ.మీ., **మొత్తం:** -. **నిబంధనలు:** 1) కార్యనిర్వాహక ఇంజనీర్, సర్కిల్-3, హయత్‌నగర్, జిహెచ్ఎంసి వారి కార్యాలయంలో కొటేషన్లు 19.06.2025న మ.03.00 గం.ల వరకు స్వీకరించబడును మరియు అవి మ.3.30 గం.లకు తెరువబడును. 2) కార్యనిర్వాహక ఇంజనీర్, హయత్‌నగర్ వారు ఏ కారణం చూపకుండానే కొటేషన్లు రద్దు చేయుటకు హక్కు కలిగి ఉన్నారు. సంబంధిత అధికారి చిరునామా: కార్యనిర్వాహక ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి, హైదరాబాద్. e-mail: eec3.ghmc@gmail.com.

**సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి**

DIPR Ro No.3641-PP/CL/Advt/1/2025-26, Dt. 16.06.2025

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-06-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942512433 | కడియాల ఎస్.దీపక్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942513767 | మిద్దె పద్మశ్రీ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942511430 | దగ్గుబాటి శ్రీవల్లి |
| 4 | జూబ్లీహిల్స్ | 103942514855 | కల్వాటీస్ ఎం.కుమార్ |
| 5 | జూబ్లీహిల్స్ | 103942512033 | శ్రీనివాస్ జొన్నలగడ్డ |
| 6 | జూబ్లీహిల్స్ | 103942515101 | అన్నవరపు శ్రీనివాస్ |
| 7 | జూబ్లీహిల్స్ | 103942515053 | కర్నాటి ఎస్.తేజ |
| 8 | జూబ్లీహిల్స్ | 103942514984 | మల్లోజి డి.చారి |
| 9 | జూబ్లీహిల్స్ | 103942513211 | దుద్దేడ బి.బాల గణేష్ గౌడ్ |
| 10 | జూబ్లీహిల్స్ | 103942513762 | మిద్దె వి.సాయి ప్రసన్న |
| 11 | జూబ్లీహిల్స్ | 103942513820 | కలకోట మాదవ్ |
| 12 | జూబ్లీహిల్స్ | 103942514334 | అస్మ సుల్తానా |
| 13 | జూబ్లీహిల్స్ | 103942514911 | బి.దీక్షిక |
| 14 | జూబ్లీహిల్స్ | 103942514985 | మేకల ఎల్.రెడ్డి |
| 15 | జూబ్లీహిల్స్ | 103942515004 | మేకల లావణ్య |
| 16 | జూబ్లీహిల్స్ | 103942515024 | మంత వి.రావు |
| 17 | జూబ్లీహిల్స్ | 103942515026 | బంగారు విశాల్ |
| 18 | జూబ్లీహిల్స్ | 103942515062 | భవనం విజయ్ |
| 19 | జూబ్లీహిల్స్ | 103942515052 | సిందే పుష్పలత |
| 20 | జూబ్లీహిల్స్ | 103942515114 | పట్టు రాధమ్మ |
| 21 | జూబ్లీహిల్స్ | 103942515124 | కట్ట డి.గౌడ్ |
| 22 | జూబ్లీహిల్స్ | 103942515182 | ఆవుల ప్రవచన |
| 23 | జూబ్లీహిల్స్ | 103942515224 | చందా సి.శేఖర్ |
| 24 | జూబ్లీహిల్స్ | 103942515295 | మహ్మద్ అర్షద్ అయూబ్ |
| 25 | జూబ్లీహిల్స్ | 103942515901 | కొండా నందన్‌కుమార్ |
| 26 | జూబ్లీహిల్స్ | 103942516882 | మహ్మద్ ఫహీయుద్దీన్ |
| 27 | జూబ్లీహిల్స్ | 103942517230 | అనీల్ సాతులూరి |
| 28 | జూబ్లీహిల్స్ | 103942517497 | లింగగిరి శ్రీకాంత్ |
| 29 | జూబ్లీహిల్స్ | 103942517770 | తొరుపునూరి అంకుష్‌కుమార్‌గౌడ్ |
| 30 | జూబ్లీహిల్స్ | 103942517819 | బుద్ధరాజు వసుందరాదేవి |
| 31 | జూబ్లీహిల్స్ | 103942518074 | అమర్త్యా లహిరి |
| 32 | జూబ్లీహిల్స్ | 103942516831 | కొడవటి మంజూష |
| 33 | జూబ్లీహిల్స్ | 103942514867 | మెట్టు డి.ప్రసాద్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

# రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు హర్షణీయం

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు**

**తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ**




సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆటో, రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ నాయకులు

హిమాయత్ నగర్, జూన్ 16 (ఆంధ్రప్రభ) : హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి ప్రభుత్వం జిఓ జారీ చేయడం, రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు ను ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకుబషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం, వి.మారయ్య, మహేష్, పి.శ్రీకాంత్, అజయ్‌బాబు, వి.ప్రవీణ్, ఎంఎ సలీం, నజీర్, రఫీక్, పి.రాంరెడ్డి, పి.యాదగిరి, ఎస్‌కెపి జమ (జిహెచ్ఎడియు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.వెంకటేష్ మాట్లాడుతూ.. కొత్తగా ఆటో రిక్షా పర్మిట్లు జారీకి, రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు గత రెండు దశాబ్దాలుగా అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించామన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ఎమ్మెల్సీ కోదండరాం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, పలుమార్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తొ చర్చలు జరిపి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 60 వేల ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి ప్రభుత్వ జిఓ జారీకి కృషి చేసారన్నారు. అలాగే రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రతిపాదన ప్రకటింపజేశారని తెలిపారు. 2013 నుండి ఆటో మీటర్ చార్జీలు నాటి ప్రభుత్వాలు పెంచకుండా నిర్లక్ష్యం వహించడంతో ఆటో డ్రైవర్లు అనేక ఆర్థిక సమస్యలనుఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆటో మీటర్ మినిమం ఛార్జి రూ.50, ఉండేటట్లు కిలోమీటర్‌కు రూ.20 చొప్పున పెంచాలన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చిన రూ.12.000 ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలన్నారు. అలాగే ఆటో డ్రైవర్ల పొట్టకొడుతున్న ఓలా, ఊబర్, రాపిడోల బైక్ టాక్సీలను నిషేదించాలని బి.వెంకటేశం విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కమతం యాదగిరి, నేతలు ఎస్.అశోక్, సిహెచ్. జంగయ్య, ఎండి.ఒమర్ ఖాన్, ఎస్కె. లతీఫ్, ఏ.బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.